నేడు సియోల్‌కు మంత్రి లోకేష్

(మూడవ పేజీ తరువాయి)

కొరియాలో పర్యటించనున్నారు. ఈ పర్యటనలో కొరియాలో వివిధ మంత్రిత్వశాఖల ప్రతినిధులతో అధికారిక సమావేశాల్లో మంత్రి లోకేష్ పాల్గొంటారు. ద్వైపాక్షిక సహకారాన్ని పెంపొందించే లక్ష్యంతో ఈ అధికారిక సమావేశాలను నిర్వహిస్తున్నా మని దక్షిణ కొరియా కాన్సులేట్ జనరల్ (చెన్నయ్) చాంగ్ న్యూన్ కిమ్ మంత్రి లోకేష్‌కు రాసిన లేఖలో పేర్కొన్నారు. ఇరుదేశాల నడుమ మరింత సహకారం, సంబంధాల బలోపేతం ఈ పర్యటన కీలక అడుగు కాగలదని భావిస్తున్నట్లు కిమ్ తెలిపారు.

ఈనెల 5వతేదీన దక్షిణ కొరియా రాజధాని సియోల్‌లో ఇండియా డయాస్పోరా ఆత్మీయ సమావేశానికి మంత్రి లోకేష్ హాజరై అక్కడి భారతీయులు, తెలుగువారిని ఉద్దేశించి ప్రసంగిస్తారు. 6వతేదీన దక్షిణ కొరియా టెక్ స్టార్టప్ సంస్థల ప్రతినిధులతో రౌండ్ టేబుల్ సమావేశంతోపాటు వివిధ సంస్థలతో పెట్టుబడి చర్చల్లో పాల్గొంటారు. అనంతరం హ్యోసంగ్ భారీపరిశ్రమ సంఘం అధ్యక్షుడు టకేషి యొకోటా, సియోల్ సెమికండక్టర్స్ వైస్ ప్రెసిడెంట్ టేహ్యూంగ్ లీతో సమావేశమవుతారు. 7వతేదీన ఎల్జీ కెమ్ గ్లోబల్ గ్లోబల్ స్ట్రాటజీ సెంటర్ ప్రెసిడెంట్, ఎల్జీ ఓవర్ సీస్ కంపెనీస్ హెడ్ యున్ జు కోహ్ ఎల్జీ టవర్స్‌లో ఏర్పాటుచేసిన విందు సమావేశంలో పాల్గొంటారు. ఎల్జీ అనుబంధ సంస్థలకు చెందిన ఉన్నత స్థాయి ప్రతినిధి బృందాలు ఈ సమావేశానికి హాజరుకానున్నాయి. 8వతేదీన కొరియన్ మెరైన్ అక్విప్ మెంట్ అసోసియేషన్ ప్రతినిధులతో రౌండ్ టేబుల్ సమావేశంలో పాల్గొంటారు. 9వతేదీన కొరియన్ పొలిటికల్ ఎఫైర్స్ డిప్యూటీ మినిస్టర్ మిస్. యుయి-హే సిసిలియా చుంగ్ తో భేటీ అవుతారు.

అనంతరం కొరియన్ ఇంటర్నేషనల్ ట్రేడ్ అండ్ ఇన్వెస్టిమెంట్స్ డిప్యూటీ మినిస్టర్ కాంచన్ కాంగ్ తో సమావేశమవుతారు. 10వతేదీన వివిధ సంస్థల ప్రతినిధులతో పెట్టుబడి చర్చలతోపాటు కొరియా ఆటో ఇండస్ట్రీ కోఆపరేషన్ ఏజెన్సీ ప్రతినిధులతో రౌండ్ టేబుల్ సమావేశానికి హాజరవుతారు. అదేరోజు రాత్రి సీఐఐ పార్టనర్ షిప్ సమ్మిట్-2026 విజయవంతం చేయాలని కోరుతూ మంత్రి లోకేష్ కొరియా కంపెనీల ప్రతినిధులతో కలిసి రోడ్ షోలో పాల్గొంటారు.

పాలన సూపర్ స్మార్ట్!

(మొదటిపేజీ తరువాయి)

గుర్తించి అవసరమైన సంకేతాలు అందిస్తుంది.. ఇప్పటికే ఒకే క్లిక్‌తో 1126 రకాల పౌరసేవలను అందించే దిశగా మనమిత్ర యాప్‌కు రూపకల్పన జరిగింది.

విపత్తుల వేళ అప్రమత్తత..

అడ్వాన్స్‌డ్ వార్నింగ్ అండ్ అడ్వైజరీ ఫర్ రెసిలియంట్ ఎకోసిస్టమ్ ప్లాట్‌ఫారమ్ రాష్ట్రంలోని అత్యంత ముఖ్యమైన పాలనా ఆవిష్కరణలలో ఒకటిగా నిలుస్తోంది. రాష్ట్రవ్యాప్తంగా 61 ప్రత్యక్ష వినియోగ సందర్భాలతో పనిచేస్తున్న ఈ విధానం వాతావరణం, జలవిజ్ఞానం, వ్యవసాయం, ప్రజారోగ్యం, గాలి నాణ్యత విపత్తు నిఘాను ఒకే ప్లాట్‌ఫారమ్‌లోకి అనుసంధానిస్తుంది. ఇది శాఖలు ప్రతిచర్యాత్మక పరిపాలన నుండి క్రియాశీలక పాలన వైపు మారడానికి వీలు కల్పిస్తుంది. కొన్ని సేవలు సంవత్సరం పొడవునా నిరంతరం పనిచేస్తుండగా, మరికొన్ని వ్యవసాయ చక్రాలు, వర్షాకాలం లేదా అత్యవసర పరిస్థితులలో క్రియాశీలమై, అధికారులకు నిజ-సమయ హెచ్చరికలు అంచనా వేయగల సమాచారాన్ని అందిస్తాయి. పౌరులకు అందుబాటులో ఉండే ఈ వేదికలకు తోడుగా, స్టేట్ డేటా లేక్ ఉంది. ఇది ప్రభుత్వంలోని వివిధ విభాగాల నుండి డేటాను ఒకే ఏకీకృత డిజిటల్ వేదికగా సమీకరిస్తుంది. తద్వారా నిజ-సమయ విశ్లేషణలు, సాక్ష్యాధారిత విధాన రూపకల్పన మరింత వేగవంతమైన ప్రజా సేవల పంపిణీకి వీలు కల్పిస్తోంది.. ఈ వేదిక ఇప్పటికే 41 విభాగాలు స్వయంప్రతిపత్తి గల సంస్థలకు చెందిన 55 డేటాబేస్‌లను అనుసంధానించింది. ఈ ఉమ్మడి డేటా మౌలిక సదుపాయాలపై ఏఐ (ఏఐ) అప్లికేషన్లు రూపొందిస్తున్నారు. డేటా ఆధారిత రికార్డుల్లో భాగంగా 17,547 పింఛను అవకతవకలను గుర్తించింది, వీటి ద్వారా సుమారు ఏటా 84.22 కోట్ల నిధులు ఆదా అవుతున్నాయి.

నకిలీలు.. మోసాలకు చెక్..

అలాగే, 1.61 లక్షల మంది మరణించిన లబ్ధిదారులను రైస్ కార్డుల నుండి తొలగించింది, జగజీవన్ జ్యోతి పథకం కింద దాదాపు 96,000 మంది అనర్హులైన లబ్ధిదారులను గుర్తించింది 1.28 లక్షల నకిలీ గృహ నిర్మాణ మంజూరులను సమీక్ష కోసం సూచించింది. రాష్ట్ర ఏఐ యాక్సిలరేషన్ ప్రాజెక్ట్ ద్వారా, ప్రభుత్వవ్యాప్తంగా 98 ఏఐ వినియోగ సందర్భాలను (యూజ్ కేసెస్) గుర్తించగా, వాటిలో 29 ఇప్పటికే రాష్ట్రవ్యాప్త ఉత్పత్తి దశలోకి ప్రవేశించాయి.. వీటిలో క్షయవ్యాధి ప్రమాద అంచనా, పంట వ్యాధుల గుర్తింపు, జీఎస్టీ మోసాల గుర్తింపు ఏఐ ఆధారిత సీసీటీవీ విశ్లేషణలు కూడా అందుబాటులోకి వస్తున్నాయి. ప్రభుత్వ అధికారుల కోసం ఆర్టీజీఎస్ లెన్స్, రెవెన్యూ వన్ సింగిల్ సెర్చ్ బార్ వంటి ప్లాట్‌ఫారమ్‌లు పరిపాలనా నిర్ణయాలు తీసుకునే విధానాన్ని మారుస్తున్నాయి. ఆర్‌టిజిఎస్ లెన్స్ 28 శాఖలలోని 506 డిపార్ట్‌మెంటల్ వర్క్‌ఫ్లోలను ఏకీకృతం చేసింది, ఇది అధికారులకు రియల్-టైమ్ డాష్‌బోర్డ్‌లు విశ్లేషణలను యాక్సెస్ చేయడానికి వీలు కల్పిస్తుంది. ఏకీకృత కుటుంబ డేటాబేస్‌ను సృష్టించడం ప్రభుత్వ పథకాల లక్ష్య నిర్దేశాన్ని మెరుగుపరచడానికి ఏఐ-ఆధారిత అభివృద్ధి చేయడం ద్వారా సంక్షేమ పంపిణీకి వ్యక్తిని కాకుండా కుటుంబాన్ని ప్రాథమిక యూనిట్‌గా మార్చాలనే లక్ష్యాలను నిర్దేశించుకుంది. వచ్చే మూడేళ్లలో రాష్ట్రంలో పూర్తి స్థాయిలో దీన్ని అమలు చేయగలిగితే సంక్షేమ పథకాలు.. ప్రజా సమస్యల పరిష్కారం.. క్షేత్ర స్థాయిలో ప్రజా సంతృప్తి స్థాయిని అంచనా వేయాలనేది ప్రభుత్వ భావన.

వాట్సాప్ గవర్నెన్స్

ప్రభుత్వ సేవలకు ఇది కొత్తరూపునిచ్చింది. ఇప్పటి వరకు మనమిత్ర వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా 17.6 లక్షల ఫిర్యాదులు అందాయి. దీనివల్ల ఏటా రూ.84.22 కోట్ల ఆదాకు అవకాశం ఏర్పడింది. రాష్ట్రంలో స్మార్ట్ గవర్నెన్స్‌కు ఏఐ డేటా చోదకశక్తిగా పనిచేయనుంది. మెరుగైన నిర్ణయాలు, సమర్థవంతమైన ప్రజా సేవల పంపిణీ కోసం డేటా ఆధారిత ప్రభుత్వాన్ని అందుబాటులోకి తెస్తున్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు దార్శనికతతో సేవలను మరింత విస్తృతం చేసే దిశగా ఆలోచనలు చేస్తున్నారు. ఏఐని పాలన మూలాల్లోనే ఏకీకృతం చేయటం ద్వారా వినూత్న మార్పునకు కార్యాచరణ సిద్ధం చేస్తోంది. విడివిడిగా ఏఐ పైలట్ ప్రాజెక్టులను అమలు చేయడానికి బదులుగా, పౌర సేవలు, రియల్-టైమ్ గవర్నెన్స్, డేటా అనలిటిక్స్ సంక్షేమ పంపిణీని మిళితం చేసే ఒక పరస్పర అనుసంధాన డిజిటల్ పర్యావరణ వ్యవస్థను నిర్మిస్తోంది. ప్రభుత్వ ప్రక్రియలను డిజిటలైజ్ చేయడంతో సరిపెట్టకుండా, సమస్యలను ముందుగానే ఊహించి, నిర్ణయాలను మెరుగుపరిచి, ప్రజా సేవలను మరింత సమర్థవంతంగా అందించగల ఒక అద్భుతమైన డేటా ఆధారిత పరిపాలనను సృష్టించడమే దీని లక్ష్యంగా చెబుతున్నారు. వాట్సాప్-ఆధారిత పౌర సేవా వేదిక అయిన మనమిత్ర 2025 జనవరిలో ప్రారంభమైనప్పటి నుండి, ఈ వేదిక 35 శాఖల పరిధిలో 1,126 రకాల ప్రభుత్వ సేవలను 5.8.2 లక్షల మంది పౌరులకు అందిస్తోంది ఇప్పటి వరకు 3.42 కోట్లకు పైగా సేవా సెషన్‌లను నమోదు చేసింది. మనమిత్రతో పౌరులు ప్రభుత్వ కార్యాలయాలను సందర్శించాల్సిన లేదా పలు శాఖల వెబ్‌సైట్‌లలో సమాచారాన్ని అన్వేషించే రోజులు మారాయి. ఈ వ్యవస్థ పౌరులు ప్రభుత్వానికి మధ్య ఒకే డిజిటల్ అనుసంధానాన్ని సృష్టించింది. ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ అంతటా కృత్రిమ మేధను పొందుపరిచింది. దీని ద్వారా పౌరులు సంభాషణాత్మక ఇంటర్‌ఫేస్‌లో టెక్స్ట్, చిత్రాలు లేదా వాయిస్ ద్వారా తమ ఫిర్యాదులను నమోదు చేసుకోవచ్చు. గత రెండేళ్లుగా ఈ ప్లాట్‌ఫారమ్ 17.6 లక్షలకు పైగా ఫిర్యాదులను స్వీకరించింది.

ఉప ప్రధానిగా అమిత్ షా!

(మొదటిపేజీ తరువాయి)

సంతోష్ సమావేశం అయ్యారు. అంతకు ముందు ఒకసారి కేంద్ర మంత్రి రాజ్‌నాథ్ నివాసంలోనూ కీలక సమావేశం నిర్వహించారు. అమిత్ షాను డిప్యూటీ పీఎంగా ప్రమోట్ చేసేలా అంతర్గతంగా చర్చలు సాగుతున్నట్లుగా తెలుస్తోంది. గతంలో వాజ్‌పేయి ప్రధానిగా ఉన్న సమయంలో ఎల్‌కే అద్వానీ ఉప ప్రధానిగా పని చేశారు. వాజ్‌పేయి తర్వాత ఎల్‌కే అద్వానీ ప్రధాని ఫేస్‌గా ముందు ఉండి పోటీ చేసినా అధికారంలోకి రాలేకపోయారు. బీజేపీ 2014 నుంచి అధికారంలో ఉన్నా, ఎప్పుడూ ఉప ప్రధాని విషయంపై ముందుకు వెళ్లలేదు. ఆ విషయం దరి దాపుల్లోకి కూడా రానివ్వలేదు. బీజేపీ మూడు సార్లు వరుసగా గెలిచింది. నాలుగోసారి గెలవాలనే గట్టి పట్టుదలతో ఉంది. కీలక మార్పుల దిశగా, బిల్లుల ఆమోదానికి పక్కా ప్లాన్‌తో వెళ్తోంది. ఈ తరుణంలో భవిష్యత్‌ను దృష్టిలో పెట్టుకొని ఉప ప్రధానిగా అమిత్ షాను తెరమీదకు తీసుకువచ్చే ప్రయత్నాలు చేస్తున్నట్లుగా తెలుస్తోంది. మోదీ తర్వాత అమిత్ షానే అనే సంకేతాలను ఇవ్వడంతో పాటు, మరొకరు ఎవరూ కూడా ప్రధాని రేసుల్లోకి రాకుండా చేసే ఎత్తుగడలో భాగంగా ఉప ప్రధాని పదవిని షాకు కేటాయించే యోచనలో ఉన్నట్లుగా విశ్వసనీయ వర్గాలు పేర్కొన్నాయి. అలాగే ఆపరేషన్ టైగర్ సక్సెస్ కావడంతో ప్రతిఫలంగా షిండే సేనకు బంపర్ బహుమతి లభించనుందని తెలుస్తోంది. అలాగే రైల్వే, ఆర్థిక శాఖల నాయకత్వంలో మార్పులు చోటుచేసుకునే అవకాశం ఉంది. పంజాబ్‌తో పాటు మహారాష్ట్ర కూడా క్యాబినెట్ విస్తరణలో గణనీయంగా లబ్ధి పొందే అవకాశాలున్నట్లుగా సమాచారం. మంత్రాంగం కొలిక్కి వచ్చినా కేబినెట్ విస్తరణ వాయిదా పడుతూ వస్తోంది. ఒక వేళ కేంద్ర కేబినెట్‌లో భారీ పునర్వ్యవస్థీకరణ జరిగితే, అమిత్ షా ఉప ప్రధాని పదవికి పదోన్నతి పొందే అవకాశం ఉందని రాజకీయ వర్గాల్లో విస్తృత చర్చ నడుస్తోంది.

అలాగే పంజాబ్ ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని, వర్షాకాల సమావేశాలకు ముందే ఈ పునర్వ్యవస్థీకరణ జరిగే అవకాశం ఉందని ఆయా నేతలు వెల్లడిస్తున్నారు. మహారాష్ట్రలో విజయవంతమైన ఆపరేషన్ టైగర్ వెనుక ఉన్న సూత్రధారులకు కూడా ఈ విస్తరణ ప్రక్రియలో ప్రతిఫలం లభించే అవకాశం ఉందని మరాఠీ నేతలు పేర్కొంటున్నారు. ఎన్‌డీఏ కూటమిని బలోపేతం చేయడంలో శివసేన (షిండే) వర్గం చేసిన కృషికి గుర్తింపుగా, ఆ వర్గానికి చెందిన శ్రీకాంత్ షిండేతో పాటు ఓమ్రాజే నింబాల్కర్, సంజయ్ బందు జాదవ్‌లకు కేంద్ర మంత్రివర్గంలో చోటు దక్కవచ్చని విశ్వసనీయ వర్గాలు పేర్కొంటున్నాయి. మహారాష్ట్రలో ఆపరేషన్ టైగర్ కు ఉప ముఖ్యమంత్రి ఏక్‌నాథ్ షిండే కుమారుడు శ్రీకాంత్ షిండే ప్రధాన సూత్రధారిగా వ్యవహరించారని సమాచారం. ఈ ఆపరేషన్ ఫలితంగానే ఉద్ధవ్ ఠాకరే నేతృత్వంలోని శివసేన (యూబీటీ) నుండి ఆరుగురు ఎంపీలు బయటకు వచ్చి, బీజేపీకి మద్దతు ఉన్న ప్రత్యర్థి వర్గంలో చేరారు. ఈ ప్రణాళిక గురించి శివసేనలోని కొద్దిమందికి మాత్రమే, అందులోనూ మహారాష్ట్ర ప్రభుత్వంలోని ఇద్దరు మంత్రులకు మాత్రమే ముందు తెలుసు. ఈ ఆపరేషన్‌లో అత్యంత కీలక ఘట్టం జూన్ 16న జరిగింది. ఆ రోజు శ్రీకాంత్ ఏర్పాటు చేసిన ప్రత్యేక విమానాల్లో ఎంపీలు ఢిల్లీకి చేరుకున్నారు. వారికి నోయిడాలోని ఒక హోటల్‌లో బస కల్పించారు. మరుసటి రోజే వారు లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లాను కలిసి, రెబల్ ఎంపీల సంతకాలతో కూడిన తీర్మానాన్ని ఆయనకు సమర్పించారు. అలాగే, మహారాష్ట్రకు చెందిన కేంద్ర రోడ్డు, రవాణా, రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీకి మరిన్ని బాధ్యతలు అప్పగించే అవకాశం ఉందని కూడా తెలుస్తోంది. ముఖ్యంగా మహారాష్ట్రకు ఈ దఫా కీలక పదవులు దక్కే అవకాశాలున్నాయని, ఇటు బీజేపీ, అటు శివసేన నుంచి ఉన్న ఎంపీలకు చోటు లభించనున్నట్లుగా విశ్వసనీయ వర్గాలు పేర్కొన్నాయి.

వర్షాకాల సమావేశాలు ఈ నెల 20 నుంచి ప్రారంభంకానున్నాయి. అంతకు ముందు రైల్వే, ఆర్థిక శాఖల నాయకత్వంలో మార్పులు ఉండవచ్చని ప్రచారం సాగుతోంది. ఇక పంజాబ్ అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో, ఇటీవల ఆమ్ ఆద్మీ పార్టీని వీడి బీజేపీలో చేరిన రాఘవ్ చద్దాకు కూడా మంత్రి పదవి దక్కే అవకాశం ఉంది. పార్టీ మారిన తర్వాత పంజాబ్‌లో బీజేపీకి కీలక ముఖంగా రాఘవ్ చద్దా కనిపిస్తున్నారు. ఆయనను ముందు ఉంచి ఆ రాష్ట్రంలో పట్టు సాధించాలనే ప్రయత్నంలో బీజేపీ ఉంది.

అమెరికా స్వరాజ్య సమరంలో మైసూరు రాజులు

ఆంగ్లేయులపై గ్లోబల్ వార్

హైదర్ అలీ పేరుతో యుద్ధ నౌక

- హైదర్ అలీ, టిప్పు సుల్తాన్‌ల దెబ్బకు తెల్ల దొరలు బలహీనం
- ఆంగ్లేయులపై పోరాటంలో జార్జ్ వాషింగ్టన్‌కు పరోక్ష సాయం
- బ్రిటన్‌కు పెద్ద సమస్యగా మైసూరు
- వేల మైళ్ల దూరంలో ఉమ్మడి శత్రువుతో పోరాటం
- అమెరికాపై మాత్రమే దృష్టి పెట్టలేకపోయిన బ్రిటన్
- అమెరికా వార్తల్లో టిప్పు సుల్తాన్
- టిప్పు సుల్తాన్ మృతికి అమెరికన్ల సంతాపం

వాషింగ్టన్/న్యూఢిల్లీ: అమెరికా తన స్వాతంత్ర్య ప్రకటన 250వ వార్షికోత్సవాలను జరుపుకుంటున్న సమయంలో, భారతదేశంలో మైసూరు రాజ్యపు పాలకులైన హైదర్ అలీ, ఆయన కుమారుడు టిప్పు సుల్తాన్ అమెరికా స్వాతంత్ర్య యుద్ధంలో ఎలా సహాయపడ్డారో తెలుసుకోవాలి. ఇది బ్రిటిష్ సామ్రాజ్యానికి వ్యతిరేకంగా జరిగిన గ్లోబల్ పోరాటంలో భాగం. హైదర్ అలీ, టిప్పు సుల్తాన్ బ్రిటిష్ శక్తిని భారతదేశంలో బలహీనపరచడం ద్వారా అమెరికా విప్లవకారులకు పరోక్షంగా సహాయం చేశారు. ఫిలడెల్ఫియాలో అమెరికా స్వాతంత్ర్య యుద్ధసమయంలో హైదర్ అలీ పేరుతో ఓ యుద్ధ నౌకను నిర్మించి, ఆయనను హీరోగా చూశారు. జార్జ్ వాషింగ్టన్ ఉత్తర అమెరికాలో బ్రిటిష్ దళాలతో పోరాడుతుండగా, హైదర్ అలీ, టిప్పు సుల్తాన్ దక్షిణ భారతదేశంలో బ్రిటిష్ ఈస్ట్ ఇండియా కంపెనీకి వ్యతిరేకంగా యుద్ధం చేశారు.

ఇద్దరూ నేరుగా లేఖలు రాసుకోలేదు. సైన్యాలు పంపలేదు. కానీ బ్రిటిష్ సామ్రాజ్య ఆశయాలు, ఫ్రాన్స్ మద్దతు కారణంగా రెండు యుద్ధాలు ఒకదానికొకటి ముడిపడ్డాయి. అమెరికా విప్లవం కేవలం అమెరికా కథ మాత్రమే కాదు. ఇది కరేబియన్, యూరప్ నుంచి భారత ఉపఖండం వరకు వ్యాపించింది. బ్రిటిష్ ఈస్ట్ ఇండియా కంపెనీ అమెరికాలోని బోస్టన్ టీ పార్టీకి కారణమైన టీ విక్రయాలు చేస్తూ భారతదేశంలోనూ మైసూరుతో ఖరీదైన యుద్ధం చేసింది. బ్రిటన్ బహుముఖ యుద్ధాలు చేయాల్సి వచ్చింది.

వేల మైళ్ల దూరంలో ఉమ్మడి శత్రువుతో పోరాటం

వాషింగ్టన్ వ్యాలీ ఫోర్జ్‌లో కష్టపడుతుండగా, హైదర్ అలీ దక్షిణ భారతదేశంలో ఈస్ట్ ఇండియా కంపెనీ విస్తరణను సవాలు చేశాడు. 1780లో పొల్లిలూర్ యుద్ధంలో (ప్రస్తుత తమిళనాడు కాంచీపురం సమీపంలో) మైసూరు దళాలు బ్రిటిష్‌ను తీవ్రంగా ఓడించి సుమారు 3000 మందిని హతం చేశాయి. బ్రిటిష్ సైనికులు, నౌకలు, డబ్బు, దృష్టి అమెరికా, భారతదేశాల మధ్య విభజన అయ్యాయి.1781 అక్టోబర్ 28న యార్క్‌టౌన్‌లో కార్న్‌వాలిస్ లొంగిపోవడం, హైదర్ అలీ విజయాన్ని న్యూజెర్సీలోని ట్రెంటన్‌లో వేడుకగా కలిసి జరుపుకున్నారు.

అమెరికాపై మాత్రమే బ్రిటన్ దృష్టి పెట్టలేకపోవడం

చరిత్రకారులు అమెరికాలో బ్రిటన్ కష్టాలను గ్లోబల్ సంఘర్షణలతో ముడిపెడతారు. రాయల్ నేవీలో సుమారు ఒక్కవైపు భాగం భారతదేశంలోని యుద్ధాలకు వెళ్లింది. ఇది అమెరికాలో బ్రిటిష్ దృష్టి, వనరులను పరిమితం చేసింది. మైసూరు ఒక్కటే అమెరికా స్వాతంత్ర్యం నిర్ణయించలేదు కానీ బ్రిటన్ యుద్ధ ప్రయత్నాలను ఖరీదైన, క్లిష్టమైనవిగా చేసింది.ఈస్ట్ ఇండియా కంపెనీ బోస్టన్‌ను బెంగాల్‌తో అనుసంధానం చేసింది. బోస్టన్ టీ పార్టీ (1773) ఈస్ట్ ఇండియా కంపెనీ టీ విక్రయాల వల్లే జరిగింది. అమెరికా వాసులు భారతదేశంలో కంపెనీ ప్రవర్తనను చూసి సామ్రాజ్య అతి వ్యాప్తిని గుర్తించారు.

అమెరికా వార్తల్లో టిప్పు సుల్తాన్

హైదర్ అలీ 1782లో మరణించాడు. టిప్పు సుల్తాన్ యుద్ధం కొనసాగించాడు. అమెరికా వార్తాపత్రికలు టిప్పు పోరాటాలను రిపోర్ట్ చేశాయి. పాఠ్యపుస్తకాలు, గుర్రాలకు కూడా హైదర్ అలీ పేర్లు పెట్టారు. 1799లో టిప్పు సుల్తాన్ శ్రీరంగపట్నంలో మరణించినప్పుడు కొందరు అమెరికన్లు దుఃఖించారు. 1800లో ఒక కార్యక్రమంలో టిప్పును రాజుకు తగిన ఆత్మ సాహసంతో పోరాడినవాడుగా వర్ణించారు. కానీ స్వాతంత్ర్యం తర్వాత అమెరికా వ్యాపారులు బ్రిటిష్ నియంత్రణలోని భారత మార్కెట్ల కోసం ఈస్ట్ ఇండియా కంపెనీతో సంబంధాలు పెంచుకున్నారు. మైసూరు, హైదర్ అలీ, టిప్పు కథ అమెరికా స్వాతంత్ర్య ఇతిహాసం నుంచి క్రమంగా మరచిపోయింది. ముగింపుగా, వాషింగ్టన్ ఒక్కరే గెలవలేదు. హైదర్ అలీ, టిప్పు సుల్తాన్ అమెరికా కోసం పోరాడలేదు. కానీ వారు బ్రిటన్‌ను బహుముఖ యుద్ధంలోకి నెట్టి, ప్రపంచంలో రెండు అతిపెద్ద ప్రజాస్వామ్య దేశాలైన భారతదేశం, అమెరికా జైత్రయాత్రకు మార్గం సుగమం చేశారు.

బ్రిటన్‌కు పెద్ద సమస్యగా మైసూరు

1770ల చివర్లో బ్రిటన్ భారతదేశంలో శక్తిని వృద్ధి చేస్తూ అమెరికాలో తిరుగుబాటును ఎదుర్కొంటోంది. ఫ్రాన్స్ 1778లో అమెరికా వైపు చేరడంతో యుద్ధం గ్లోబల్‌గా మారింది. 1779లో బ్రిటన్ ఫ్రాన్స్ నియంత్రణలో ఉన్న మాహే ఓడరేవును ఆక్రమించింది. ఇది హైదర్ అలీకి కీలకం కావడంతో ఆయన రెండవ ఆంగ్ల-మైసూరు యుద్ధం (1780-1784) ప్రారంభించారు. ఫ్రాన్స్ అడ్మిరల్ పియర్ ఆండ్రే డి సఫ్రెన్‌ను మైసూరుకు మద్దతుగా పంపింది. బ్రిటన్ ఖండాల వ్యాప్తంగా రక్షణ చేయాల్సి వచ్చింది.చికాగో చరిత్రకారుడు బ్లేక్ స్మిత్ ప్రకారం, జార్జ్ వాషింగ్టన్, హైదర్ అలీ ఒకే శత్రువుతో పోరాడారు. ఒకే మిత్రుడిని (ఫ్రాన్స్) పంచుకున్నారు. ఫ్రాన్స్ బ్రిటన్‌ను బలహీనపరచడానికి కాలనీల తిరుగుబాట్లను ప్రోత్సహించింది.

కాశ్మీర్‌లో 250 అడుగుల ఎత్తైన జెండా

సైనికుల త్యాగాలకు నివాళిగా ఏర్పాటు.. అమర్నాథ్ యాత్రికులకు కనువిందు.. స్ఫూర్తి





శ్రీనగర్: అమర్‌నాథ్ యాత్రకు కీలక ప్రవేశ మార్గమైన జమ్ము-కాశ్మీర్‌లోని అనంతనాగ్ జిల్లా చందన్‌వాడిలో భారత సైన్యం భారీ జాతీయ జెండాను ఆవిష్కరించింది. ఇండియన్ ఆర్మీకి చెందిన చినార్ కార్ప్స్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ త్రివర్ణ పతాకం 250 అడుగుల ఎత్తులో రెపరెపలాడుతోంది. దక్షిణ కాశ్మీర్‌లోనే అత్యంత ఎత్తైన జాతీయ జెండాగా దీన్ని సైన్యం దేశానికి అంకితం చేసింది. పవిత్ర అమర్‌నాథ్ యాత్రలో పహల్గామ్ మార్గానికి ప్రవేశ ద్వారంగా భావించే చందన్‌వాడిలో ఈ కార్యక్రమాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. జాతీయ జెండా ఆవిష్కరణతో పాటు జాతీయ గీతాలాపనతో కార్యక్రమం ప్రారంభమైంది. ఈ సందర్భంగా దేశభక్తి, జాతీయ సమైక్యతను ప్రతిబింబించే వాతావరణం నెలకొంది. ఈ కార్యక్రమంలో చినార్ కార్ప్స్‌కు చెందిన సీనియర్ సైనికాధికారులు, పౌర యంత్రాంగ ఉన్నతాధికారులు, ఇతర భద్రతా దళాల ప్రతినిధులు, మాజీ సైనికులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు. ఆర్మీ సెక్టర్ కమాండర్, కమాండింగ్ ఆఫీసర్, కాశ్మీర్ ఐజీ, దక్షిణ కాశ్మీర్ డీఐజీ సహా పలువురు ఉన్నతాధికారులు హాజరయ్యారు.

దేశ సరిహద్దుల రక్షణతో పాటు జమ్మకశ్మీర్‌లో శాంతి, స్థిరత్వం, సామాజిక-ఆర్థిక, అభివృద్ధి, అమర్‌నాథ్ యాత్ర విజయవంతమైన నిర్వహణలో కూడా భారత సైన్యం కీలక పాత్ర పోషిస్తోందని చినార్ కార్ప్స్ వెల్లడించింది. చందన్‌వాడిలో ఏర్పాటు చేసిన ఈ జాతీయ జెండా దేశం కోసం ప్రాణత్యాగం చేసిన వీర జవాన్లకు నివాళిగా నిలుస్తుందని సైన్యం పేర్కొంది. త్రివర్ణ పతాకం ఆశ, సామరస్యం, జాతీయ సమైక్యతకు శాశ్వత చిహ్నంగా భావిస్తున్నామని తెలిపింది. ఈ చొరవను స్థానిక ప్రజలు హర్షం వ్యక్తం చేస్తూ స్వాగతించారు. 250 అడుగుల ఎత్తులో రెపరెపలాడుతున్న త్రివర్ణ పతాకం తమలో దేశభక్తిని మరింత పెంచిందని చెప్పారు. రానున్న తరాలకు జాతీయ ఐక్యత, దేశభక్తి సందేశాన్ని అందించడంతో పాటు భారత సాయుధ దళాల త్యాగాలను ఎప్పటికీ గుర్తు చేస్తుందని అభిప్రాయపడ్డారు.

బోటు షికారుకు గ్రీన్‌సిగ్నల్

- పాపికొండలు విహారయాత్రకు అనుమతి
- 20 రోజుల విరామం.. తర్వాత బోటింగ్
- గండిపోశమ్మ ఆలయం నుంచి శ్రీకారం
- 15 ప్రైవేట్ బోట్లు, ఒక ఏపీటీడీసీ బోటు ప్రయాణం



అమరావతి, ఆంధ్రప్రభ: పాపికొండలు విహారయాత్రకు అధికారులు పచ్చజెండా ఊపారు. ఇరవై రోజుల తర్వాత శనివారం నుంచి పునరుద్ధరిస్తూ అనుమతులు మంజూరు చేశారు. పోలవరం జిల్లా దేవీపట్నం మండలంలో గండిపోశమ్మ ఆలయం నుంచి బయలుదేరేందుకు 15 ప్రైవేట్ బోట్లు, ఒక ఏపీటీడీసీ బోటు సిద్ధమయ్యాయి. గత నెల 14న పోశమ్మగండి నుంచి గోదావరిలో విహారయాత్రకు బయలుదేరిన ఓ పర్యాటక బోటు సాంకేతిక లోపంతో నిలిచిపోయిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో అధికారులు విహారయాత్రను తాత్కాలికంగా నిలిపివేసి, తాజాగా అనుమతులిచ్చారు. పోలవరం జిల్లాలో పాపికొండలు పర్యటకుల భద్రత కోసం ప్రభుత్వం చర్యలు చేపట్టింది. గోదావరి నదిలో పాపికొండలు పర్యటనకు వెళ్లే పర్యాటక బోట్లను విస్తృత తనిఖీలు చేయిస్తోంది. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు నదిలో తిరిగే బోట్ల భద్రతా ప్రమాణాలను స్థానిక అధికారులు తనిఖీలు చేస్తున్నారు. ఇటీవల కాలంలో పలు ఘటనలు జరిగిన దృష్ట్యా అప్రమత్తమైన అధికారులు, భద్రతపై అత్యంత ప్రాధాన్యత ఇచ్చేలా చర్యలకు ఉపక్రమించారు. విహార యాత్ర తాత్కాలికంగా నిలిపివేసి బోట్లను తనిఖీలు చేపట్టారు. భద్రతా చర్యల అనంతరం ఇప్పుడు మళ్లీ గోదావరిలో పడవ ప్రయాణానికి అధికారులు పచ్చజెండా ఊపారు.

AMARAVATI DEVELOPMENT CORPORATION LIMITED (ADCL)
(CIN Number : U93000AP2015SGC105535), E-mail : ccdmc.amaravati@gmail.com
Block 4, Near APCRDA Project Office, Rayapudi Post, Tulluru (M), Amaravati, Guntur (Dist.), A.P.- 522237

E-procurement Tender Notice

NO.10/CE/ADC/ENGG/2026-27 DATED. 02.07.2026

1. Shifting and erection of 11 kV and 33 kV Overhead Power lines in Palavagu and E5 Road including dismantling of existing lines and poles obstructing road development works in Amaravati Capital City -Estimate Cost- Rs.166.00 lakhs.
2. Providing lighting arrangement with all necessary accessories in the Mandadam Nursery, Amaravati Capital City.- Estimate Cost- Rs.15.61 lakhs.

The bids can be downloaded on "ap-eprocurement" portal @ tender.apeprocurement.gov.in For S.No.1: from 06.07.2026 to 14.07.2026 and last date for submission of Bids on 14.07.2026, bid opening on 14.07.2026. For S.No.2 : from 06.07.2026 to 20.07.2026 and last date for submission of Bids on 20.07.2026, bid opening on 20.07.2026. For any further clarifications, contact Sri. G.Lakshmi Narayana, Executive Engineer (Electrical), ADCL, Rayapudi, Amaravati, Ph.No: 8977750158 Sd/- Chairperson & Managing Director, ADCL, Rayapudi, Amaravati.

ఫారం ఎ
బహిరంగ ప్రకటన
(ఇన్‌సాల్వెన్సీ & బ్యాంక్ రప్టసీ బోర్డ్ ఆఫ్ ఇండియా (ఇన్‌సాల్వెన్సీ రిజల్యూషన్ ప్రాసెస్ ఫర్ కార్పొరేట్ పర్సన్స్) రెగ్యులేషన్స్, 2016 యొక్క రెగ్యులేషన్ 6 క్రింద)
మెస్సర్స్ బ్లాక్‌బర్న్ ఫ్యూయల్స్ ప్రైవేట్ లిమిటెడ్ యొక్క
రుణదాతల గమనిక కొరకు

సంబంధిత వివరాలు		
1.	కార్పొరేట్ రుణగ్రహీత యొక్క పేరు	బ్లాక్‌బర్న్ ఫ్యూయల్స్ ప్రైవేట్ లిమిటెడ్
2.	కార్పొరేట్ రుణగ్రహీత యొక్క స్థాపించిన తేది	29-01-1992
3.	కార్పొరేట్ రుణగ్రహీత ఏర్పాటైన / నమోదిత అథారిటీ	ఆర్ఓసి - విజయవాడ
4.	కార్పొరేట్ రుణగ్రహీత యొక్క కార్పొరేట్ గుర్తింపు నెం. / లిమిటెడ్ లయబులిటీ ఐడెంటిఫికేషన్ నెం.	U68200AP1992PTC013774
5.	కార్పొరేట్ రుణగ్రహీత యొక్క నమోదిత కార్యాలయం మరియు ప్రధాన కార్యాలయం (ఏమైనా ఉంటే) యొక్క చిరునామా	**ఆర్ఓసి తో నమోదిత కార్యాలయం:** ఇం.నెం. 1-81, గణపతి నివాస్, శ్రీనివాసా నగర్, ఎస్ సి ఎస్ రోడ్, విజయనగరం ఆంధ్రప్రదేశ్, ఇండియా-535001.
6.	కార్పొరేట్ రుణగ్రహీతకు సంబంధించి ఇన్‌సాల్వెన్సీ ప్రారంభ తేది	**జూన్ 30, 2026** న ఎన్‌సిఎల్‌టి అమరావతి బెంచ్ సిపి (ఐబి) నెం.4/9/ఎఎంఆర్/2026 (03.07.2026న ఐఆర్‌పి ఉత్తర్వు యొక్క స్వీకరించబడినది)
7.	ఇన్‌సాల్వెన్సీ రిజల్యూషన్ ప్రక్రియ ముగింపు అంచనా తేది	డిసెంబర్ 27, 2026 సిఐఆర్‌పి యొక్క ప్రారంభ తేది అనగా జూన్ 30, 2026 నుండి 180 రోజులు
8.	మధ్యంతర రిజల్యూషన్ ప్రొఫెషనల్‌గా వ్యవహరిస్తున్న ఇన్‌సాల్వెన్సీ ప్రొఫెషనల్ యొక్క పేరు మరియు రిజిస్ట్రేషన్ నెం.,	ఎంఎస్ మైలవరపు సుజాత IBBI Regn. No.:IBBI/IPA-003/00434/ 2023-2024/14286
9.	బోర్డుతో నమోదైన విధంగా మధ్యంతర రిజల్యూషన్ ప్రొఫెషనల్ యొక్క చిరునామా మరియు ఇ-మెయిల్	ఫ్లాట్ నెం.ఎ-302, వినయగర్ ఓషనిక్ అపార్ట్‌మెంట్స్, పాండు రంగాపురం, విశాఖపట్టణం, ఆంధ్రప్రదేశ్-530003 ఇ-మెయిల్: sujatam777@gmail.com మొబైల్ నెం.: 9739973520.
10.	మధ్యంతర రిజల్యూషన్ ప్రొఫెషనల్‌తో ఉత్తర ప్రత్యుత్తరాల కొరకు ఉపయోగించుటకు చిరునామా మరియు ఇ-మెయిల్	డైరెక్టర్స్ రెసిడెన్స్, ఐఐఎం, విశాఖపట్నం క్యాంపస్, గంభీరం (గ్రా.), ఆనందపురం (మం.), విశాఖపట్నం-531163. ఇ-మెయిల్: bfpl.cirp26@gmail.com మొబైల్ నెం.: 9739973520.
11.	క్లెయింలు సమర్పించుటకు చివరి తేది	14 జులై, 2026 అనగా సిఐఆర్‌పి ఉత్తర్వు స్వీకరించిన తేదీ జూన్ 30, 2026 నుండి 14 రోజులు
12.	మధ్యంతర రిజల్యూషన్ ప్రొఫెషనల్‌చే నిర్ధారించిన, సెక్షన్ 21 యొక్క ఉపసెక్షన్ (6ఎ) యొక్క క్లాజ్ (బి) క్రింద రుణదాతల యొక్క ఏవేని తరగతులు ఉంటే	ప్రస్తుతం వర్తించదు
13.	తరగతిలో రుణదాతల యొక్క అధీకృత ప్రతినిధిగా వ్యవహరించుటకు గుర్తించబడిన ఇన్‌సాల్వెన్సీ ప్రొఫెషనల్స్ యొక్క పేర్లు (ప్రతి తరగతి కొరకు మూడు పేర్లు)	ప్రస్తుతం వర్తించదు
14.	(ఎ) సంబంధిత ఫారాలు మరియు (బి) అధీకృత ప్రతినిధుల వివరాలు లభించు ప్రదేశం:	Weblink: https://ibbi.gov.in/en/home/downloads ii) భౌతిక చిరునామా: పాయింట్ 10 లో పేర్కొన్న విధంగా మరియు iii) ఇ-మెయిల్ ఐఆర్‌పి: bfpl.cirp26@gmail.com iii) వెబ్‌సైట్: లేదు వర్తించదు

ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా జాతీయ కంపెనీ లా ట్రిబ్యునల్, అమరావతి బెంచ్ వారు **జూన్ 30, 2026**న **మెస్సర్స్ బ్లాక్‌బర్న్ ఫ్యూయల్స్ ప్రైవేట్ లిమిటెడ్** యొక్క కార్పొరేట్ ఇన్‌సాల్వెన్సీ రిజల్యూషన్ ప్రక్రియ ప్రారంభమునకు ఉత్తర్వు చేసియున్నారు.

మెస్సర్స్ బ్లాక్‌బర్న్ ఫ్యూయల్స్ ప్రైవేట్ లిమిటెడ్ యొక్క రుణదాతలకు ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా ఎంట్రీ నెం.10 ఎదురుగా సూచించబడిన చిరునామా వద్ద మధ్యంతర రిజల్యూషన్ ప్రొఫెషనల్‌కు జులై 14, 2026 లోపు లేదా అంతకన్నా ముందు రుజువుతో వారి క్లెయింలను సమర్పించవలసినదిగా కోరడమైనది.

ఆర్థిక రుణదాతలు ఎలక్ట్రానిక్ పద్ధతి ద్వారా మాత్రమే రుజువుతో వారి క్లెయింలు సమర్పించవలెను. ఇతర రుణదాతలందరూ పోస్టుద్వారా లేదా ఎలక్ట్రానిక్ పద్ధతి ద్వారా, స్వయంగా రుజువుతో క్లెయింలను సమర్పించవచ్చు.

ఎంట్రీ నెం.12 లో లిస్ట్ అయిన విధంగా ఏ తరగతినకు చెందిన ఆర్థిక రుణదాత ఫారం సిఎ లో తరగతి (ప్రస్తుతం లేదు) యొక్క అధీకృత ప్రతినిధులుగా వ్యవహరించుటకు ఎంట్రీ నెం.13 లో లిస్ట్ అయిన ముగ్గురు ఇన్‌సాల్వెన్సీ ప్రొఫెషనల్స్ నుండి అధీకృత ప్రతినిధి యొక్క వారి ఎంపిక సూచించవలెను.

క్లెయింల యొక్క అసంబద్ధమైన లేదా తప్పుదోవ పట్టించే రుజువుల యొక్క సమర్పణ అపరాధం విధించుటకు దారితీస్తుంది.

సం/- ఐపి మైలవరపు సుజాత
మెస్సర్స్ బ్లాక్‌బర్న్ ఫ్యూయల్స్ ప్రైవేట్ లిమిటెడ్ యొక్క
మధ్యంతర రిజల్యూషన్ ప్రొఫెషనల్
ప్రదేశం: విశాఖపట్టణం Regn. No.: IBBI/IPA-003/00434/2023-2024/14286
తేది: 05-07-2026 ఎఎఫ్ఎ చెల్లుబాటు 31.12.2026 వరకు